నిమజ్జనానికి చెరువుల వద్ద సౌకర్యాలు

- వినాయక ఉత్సవాలను ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలి
- అధికారులు అప్రమత్తంగా ఉండాలి..
- మేయర్ గద్వాల విజయలక్ష్మి
- చర్లపల్లి చెరువును సందర్శించిన మేయర్, డిప్యూటీ మేయర్, జోనల్ కమిషనర్, ఎమ్మెల్యే

చర్లపల్లి చెరువు వద్ద సౌకర్యాలను పరిశీలించడానికి వెళ్తున్న మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్, తదితరులు

చర్లపల్లి, సెప్టెంబర్ 5 : గణేశ్ నిమజ్జనానికి చెరువుల వద్ద సౌకర్యాలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి చెరువును స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్, గ్రేటర్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి, ఏసీపీ మహేశ్ కుమార్, సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్, వివిధ విభాగాల అధికారులతో కలిసి ఆమె పరిశీలించి.. సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, గణేశ్ ఉత్సవాలతోపాటు నిమజ్జన ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. వినాయక మండపాల నిర్వాహకులు ఉత్సవాలు ముగిసే వరకు పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనుమానితులు, అనుమానాస్పద వస్తువుల పట్ల జాగ్రత్తలు తీసుకొని పోలీసులకు సమాచారం అందించాలని ఆమె సూచించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ .. నిమ్మజ్జన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు మండపా నిర్వాహకులు పోలీసులకు తెలియచేయాలన్నారు. సమస్యలు తలెత్తితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, సీఐలు అంజయ్య, రవికుమార్, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా చిలుకానగర్ డివిజన్‌లోని ప్రధాన రహదారిలో మేయర్ పర్యటించారు.



చిలుకానగర్ డివిజన్‌లో పర్యటించిన మేయర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్

ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్, షిరిడీనగర్ కాలనీలో వరదముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

వరదముంపు రాకుండా నాలాల విస్తరణ

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 5: వరదముంపు రాకుండా నాలాలను విస్తరిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ , షిరిడీనగర్ కాలనీ, కల్యాణ్‌నగర్ కాలనీల వరదముంపు ప్రాంతాల్లో అధికారులతో కలసి ఆయన పాదయాత్ర చేపట్టి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీల్లో పది మీటర్లు ఉండాల్సిన నాలా కొద్ది దూరం తర్వాత ఆక్రమణలతో రెండు మీటర్లకు తగ్గిపోయిందని అన్నారు. దీంతో వరదనీరు పారుదల సరిగ్గాలేక నాలనీలు ముంపునకు గురవుతున్నాయని అన్నారు. రైల్వే ఆర్‌పీఎఫ్ మైదానం నుంచి వచ్చే వరదనీరు షిరిడీనగర్ కాలనీకి చేరుతుండటంతో సమస్య మరింత జఠిలమైయిందని అన్నారు. షిరిడీనగర్, కల్యాణ్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘాలు సమన్వయంతో వరదముంపు సమస్యను పరిష్కరించడంలో సహకరించాలని అన్నారు. వచే వర్షాకాలంలోపు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, శానిటేషన్ ఆఫీసర్ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు ఆకుల నర్సింగరావు, జగదీశ్‌గౌడ్, నాయకులు రాముయాదవ్, చిన్నయాదవ్, నవీన్ యాదవ్, కిట్టు,శ్రీధర్ పాల్గొన్నారు.

ఎస్ఎన్‌డీపీ పనుల పరిశీలన..

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 5 : నేరేడ్‌మెట్ డివిజన్, యాప్రాల్ స్వర్ణాంధ్ర కాలనీలో రూ. 41కోట్ల నిధులతో జరుగుతున్న బాక్స్‌డ్రైన్ పనులను గురువారం వివిధశాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పరిశీలించారు. ఈ మేరకు రోడ్డు క్రాసింగ్ కారణంగా బాక్స్‌డ్రైన్ (ఎస్ఎన్‌డీపీ) పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బందులు జరగకుండా వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఎన్‌డీపీ డీఈ వేదకుమారి, బీఆర్ఎస్ నాయకులు ఉపేందర్‌రెడ్డి, జీకే హన్మంతరావు, మేకల రాముయాదవ్, శ్యాం, పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : డీజేఎస్

ఉప్పల్, సెప్టెంబర్ 5 : ఆటోకార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం దళిత జన సమితి రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు, దళిత జన కార్మిక విభాగం రాష్ట్ర ఇన్‌చార్జి బొజ్జ రమేశ్ అధ్యర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిశారు. ఈమేరకు ఆయనకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో ఆటో రంగంపై ఎక్కువ మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణంతో ఇబ్బందులు పడుతున్నారని, వీటితో ఇబ్బంది పడుతున్న ఆటోకార్మికులకు న్యాయం చేసేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు సయ్యద్ మాజీద్, ఇప్పల కుమార్, పులి శ్రీకాంత్, సంజయ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

రేపు ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో వినాయక పూజలు

కీసర: కీసరలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో వినాయకచవితి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈనెల 7న ఉదయం 6గంటలకు సుప్రభాత సేవ, 6.30గంటలకు ప్రసన్నాంజనేయ స్వామివారికి చందనాభిషేకం, కాశీ విశ్వేశ్వరాలయం స్వామివారికి పంచామృతాభిషేకం కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

కోడి పిల్లల పంపిణీ

శామీర్‌పేట, సెప్టెంబర్ 5 : పెరటి కోళ్ల పెంపకంతో కుటుంబ ఆర్థిక ఎదుగుదలకు దోహదపడుతుందని డీఆర్‌డీవో సాంబశివరావు అన్నారు. మూడుచింతలపల్లి మండల సమాఖ్య మహిళా సంఘాలు 33 మందికి గురువారం బ్యాక్వార్డ్ ఫ్రాట్రీ(పెరటి కోళ్ల) పథకం కింద కోడి పిల్లలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో పెరటి కోళ్ల పెంపకం ఆ కుటుంబానికి పోషకాహారం అందించడంపాటు లాభదాయకం అన్నారు. కార్యక్రమంలో డీపీఎం లత, ఏపీఎం మున్నుస్వామి, మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీలత, సీసీలు, వీవోఏలు గ్రామ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

రాజీవ్‌నగర్‌లో పర్యటన

ఉప్పల్, సెప్టెంబర్ 5 : నాచారం డివిజన్ రాజీవ్‌నగర్‌లో గురువారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పర్యటించారు. ఈ మేరకు కాలనీలో పర్యటించి, సమస్యలు తెలుసుకున్నారు. డ్రైనేజీ, రోడ్లు, తదితర సమస్యలను కార్పొరేటర్ దృష్టికి కాలనీవాసులు తీసుకువచ్చారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, సంపత్, సుబ్రహ్మణ్యశర్మ, దయానంద్‌గౌడ్, ముళీకృష్ణ, యాసిన్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పాలనలో మహిళ లకు రక్షణ లేదు'

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 5 : రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర నాయకులు, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. కొమురం భీమ్ జిల్లాలో గిరిజన మహిళపై అత్యాచారం ఘటనకు నిరసనగా గురువారం దమ్మాయిగూడలో మేడ్చల్ రూరల్ జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మి, నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు వేణు, మహిళ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత నాయక్, సంధ్యారెడ్డి, ప్రశాంతి, సువర్ణ, శైలజా, నాయకులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

ఉప్పల్, సెప్టెంబర్ 5 : మల్లాపూర్‌లోని మీఎన్ఆర్ గార్డెన్‌లో ఉప్పల్ మండలానికి చెందిన 443 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం పేదింటి ఆడపడుచులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన తులం బంగారం హామీని కూడా నెరవేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మండల తాసీల్దార్ వాణిరెడ్డి, కార్పొరేటర్లు శాంతిసాయిజెన్ శేఖర్, బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్, పన్నాల దేవేందర్‌రెడ్డి, రజితా పరమేశ్వర్‌రెడ్డి, కక్కిరేణి చేతన హరీష్, బండారి శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి

శామీర్‌పేట, సెప్టెంబర్ 5 : వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని తూంకుంట మున్సిపాలిటీ కమిషనర్ వెంకటగోపాల్ సూచించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శామీర్‌పేట చెరువులో ఏర్పాటు చేస్తున్న నిమజ్జన ఘాట్‌ను అన్ని శాఖల అధికారులతో కలిసి గురువారం ఆయన సందర్శించారు. నిమజ్జనాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. విద్యుత్, పారిశుధ్యం, ఫైర్ గజ ఈతగాళ్లు, తదితర సదుపాయాలు కల్పించాలన్నారు. వినాయక నిమజ్జనాలకు విచ్చేసే భక్తులు అధికారుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, శామీర్‌పేట ఎంపీడీవో మమతా భాయి, సీఐ శ్రీనాథ్, డీఐ గంగాధర్, ట్రాఫిక్ సీఐ హనుమంత్‌గౌడ్, డీఈఈ సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

పుస్తకాలు చదవడంలో ఆసక్తిని పెంచుకోవాలి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 5: పుస్తకాలు చదవడంలో ఆసక్తిని పెంచుకోవాలని రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ మహ్మద్ రియాజ్ అన్నారు. గురువారం మౌలాలి డివిజన్ సాయినాథ్‌పురంలో లేమెన్స్ ఇవాంజెలికల్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో చెన్నైకు చెందిన బ్యూటిపుల్ బుక్స్... క్రైస్తవ బుక్స్ ప్రదర్శనను చైర్మన్ రియాజ్ ప్రారంభించారు. బుక్స్ ప్రదర్శన ఈ నెల 9 వరకు ఉదయం 10నుంచి రాత్రి 9గంటల వరకు ఉంటుంది.

పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో స్పోర్ట్స్ మీట్

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయలో గల పోలీస్ ట్రైనింగ్ కశాశాలలో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కళాశాలలో 700 మంది పోలీస్ ట్రైనింగ్ అభ్యర్థులు, సిబ్బంది ఉండగా వారికి వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్పీ మధుకర్ స్వామి, అడిషనల్ ఎస్పీ వెంకటేశ్ బాబు, డీఎస్పీ జవహర్ పాల్గొన్నారు.

– మేడ్చల్ రూరల్, సెప్టెంబర్ 5

మట్టి గణపతులనే పూజిద్దాం..

ఉప్పల్ గణేశ్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సహాయ ఫౌండేషన్ చైర్మన్ ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో మట్టి సీడ్ వినాయకుల పంపిణీలో భాగంగా గురువారం మట్టి సీడ్ గణపతి ప్రతిమను మేయర్ గద్వాల విజయలక్ష్మికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు జెట్ట కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

– ఉప్పల్, సెప్టెంబర్ 5

అల్వాల్ సర్కిల్ కార్యాలయం వద్ద ..

మల్కాజిగిరి, సెప్టెంబర్ 5: పర్యావరణ పరిరక్షణ కోసం వినాయక చవితి పండుగకు మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించాలని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం అల్వాల్ సర్కిల్ కార్యాలయం వద్ద డీసీ, అల్వాల్ డివిజన్‌లో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, మౌలాలి డివిజన్‌లో కార్పొరేటర్ సునీతాశోఖర్ యాదవ్‌లు భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశ్, యాదగిరి, ప్రేమ్, సాజిద్, అంజయ్య, కాసుల శివకుమార్‌గౌడ్, వెంకటేశ్, నాగేంద్రచారి, తదితరులు పాల్గొన్నారు.

దమ్మాయిగూడ పరిధిలో..

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 5 : ప్రతి ఒక్కరూ మట్టి గణపతులు ప్రతిష్ఠించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించాలని కౌన్సిలర్ పాండాల అనురాధ యాదగిరిగౌడ్ అన్నారు. గురువారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని భావనారుషి పద్మశాలి సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ దీప యేముల ఆధ్వర్యంలో మట్టి గణపతులను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. రసాయనాలతో కూడిన విగ్రహాలను ఏర్పాటు చేయొద్దని, మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి వాతావరణం, నీరు కలుషితం కాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రమేశ్, జనార్దన్, విజయ్‌కుమార్, నరేంద్రరెడ్డి, కిశోర్ రెడ్డి, నాయకులు యాదగిరి గౌడ్ పాల్గొన్నారు.

వార్డు కార్యాలయంలో..

రామంతాపూర్,సెప్టెంబర్ 5 : పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను పూజించాలని కార్పొరేటర్ బండారు శ్రీవాణి పేర్కొన్నారు. గురువారం వార్డు కార్యాలయంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నాయకులు కుమారస్వామి, నారాయణదాసు, దయానంద్‌రెడ్డి, తిరుపతయ్య, సువర్ణషిండె, కాలనీ వాసులు పాల్గొన్నారు.

వినాయకనగర్ డివిజన్‌లో..

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 5 : మట్టి వినాయకులను పూజిద్దాం..పర్యావరణాన్ని రక్షిద్దాం అంటూ వినాయకనగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. గురువారం బీసీ కులాల ఐక్యవేదిక సభ్యులకు మట్టి వినాయకుల విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ .. రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలు, రసాయనాలతో చేసిన వినాయక ప్రతిమలు కాకుండా మట్టి విగ్రహాలను మాత్రమే పూజించాలని కోరారు. శుక్రవారం ఉదయం ఈస్ట్ ఆనంద్‌బాగ్, దీన్‌దయాల్‌నగర్, వినాయకనగర్ చౌరస్తాలో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు అదృశ్యం

సంబీప్(ఫైల్)

మల్కాజిగిరి, సెప్టెంబర్ 5: వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యమయ్యారు. ఈ సంఘటనలు మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నాయి. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం... శివపురికి చెందిన సందీప్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం ఉదయం సందీప్ కాలేజీకి వెళ్లాడు. తల్లి స్వప్న మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూడగా కుమారుడి బట్టలు కనిపించ లేదు. వెంటనే సందీప్‌కు ఫోన్ చేయగా.. స్విచ్ ఆఫ్ ఉంది. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు .. స్నేహులు, స్థానికంగా గాలించినా ఆచూకీ లభించ లేదు. దీంతో గురువారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మతిస్థిమితంలేని వ్యక్తి..

మహ్మద్ ఇక్బాల్(ఫైల్)

ఐఎన్ నగర్‌కు చెందిన మహ్మద్ ఇక్బాల్ కొంతకాలంగా మతిస్థిమితం లేక చికిత్స పొందుతున్నాడు. మంగళవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి రాత్రి అయినా రాలేదు. కుటుంబ సభ్యులు స్థానికంగా గాలించినా ఆచూకీ లభించలేదు. గురువారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఉత్సవ సమితి కన్వీనర్‌పై దాడి.. కేసు

ఉప్పల్, సెప్టెంబర్ 5 : భాగ్యనగర్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ రెవెల్లి రాజుపై జరిగిన దాడి ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ఉప్పల్ సీఐ ఎలక్షన్‌రెడ్డి కథనం ప్రకారం.. మేయర్ పర్యటన సందర్భంగా ఉప్పల్‌లో తనపై దాడి చేశారని ఉప్పల్‌కు చెందిన రెవెల్లి రాజు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంద మురళి, శివ, ఈగ అంజయ్యపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయులు ఆదర్శవంతంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ గౌతమ్.. ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం..ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం, జ్ఞాపికల అందజేత

కాప్రా జడ్‌పీహెచ్ఎస్ స్కూల్ అసిస్టెంట్ జ్యోతికి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ప్రశంసాపత్రాన్ని, జ్ఞాపికను అందజేసి సత్కరిస్తున్న జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 5 : విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆదర్శవంతంగా ఉండి మరింత బాధ్యతతో వ్యవహరించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డా.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచి వారికి నచ్చిన ఉపాధ్యాయులను రోల్ మోడల్‌గా తీసుకొని.. వారి భాష, ఆహార్యాన్ని, నడవడికను అనుసరిస్తూ ఉంటారని, అందుకే ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శవంతంగా ఉండాలని అన్నారు. గరువు ప్రాముఖ్యతను అందరికి తెలియజేసేందుకు ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. అదనపు కలెక్టర్ రాధికాగుప్తా మాట్లాడుతూ.. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రధానంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ విజయకుమారి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

నాగారం, దమ్మాయిగూడలలో..

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నాగారం,దమ్మాయిగూడ మున్సిపాలిటీల లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగారంలో మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, దమ్మాయిగూడలో చైర్‌పర్సన్ వసుపతి ప్రణీతలు ఉపాధ్యాయులను సత్కరించారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక

కాప్రా, సెప్టెంబర్ 5: కాప్రా జిల్లాపరిషత్ హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్(ఆంగ్లం)గా విధులు నిర్వహిస్తున్న జి.జ్యోతిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక చేశారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉపాధ్యాయురాలు జ్యోతికి కలెక్టర్ గౌతమ్ ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేసి శాలువాతో సత్కరించారు. అలాగే.. కాప్రా డివిజన్, ఆదిత్యనగర్‌లోని విజయాహైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు.

సీఎంఆర్‌లో..

మేడ్చల్, సెప్టెంబరు 5 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ సెట్‌లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువా, పూల మాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి గోపాల్‌రెడ్డి, సీఈవో అభినవ్ రెడ్డి , ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణ, డీన్ దేవదాస్, స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ రవికుమార్, డాక్టర్ రాజేశ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నాగరాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

- గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్‌లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఐఐటీహెచ్ రసాయన శాస్త్ర ప్రొఫెసర్ మల్లారెడ్డి హాజరై, ఉత్తమ అధ్యాపకులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్, డీన్‌లు, హెచ్‌వోడీలు పాల్గొన్నారు. కాగా నర్సింహ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ జక్కుల నర్సింహ రెడ్డి, కార్యదర్శి త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ మోహన్ బాబు, ప్రిన్సిపాల్ లోకనాథం, డీన్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే క్వార్టర్స్‌లోని రిక్రియేషన్ క్లబ్‌లో..

మల్కాజిగిరి : ఉత్సహంగా టీచర్స్ డే వేడుకలను దక్షిణ మధ్య రైల్వే విశ్రాంత టీచర్స్ జరుపుకున్నారు. మౌలాలిలోని రైల్వే క్వార్టర్స్‌లోని రిక్రియేషన్ క్లబ్‌లో 13వ రిటైర్డ్ టీచర్స్ సమావేశం నిర్వహించారు.

మల్లాపూర్ డివిజన్‌లో..

మల్లాపూర్ : మల్లాపూర్ డివిజన్, అన్నపూర్ణకాలనీలోని శ్రీనికేతన్ హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ చిక్కాసర్సింహ, ఉపాధ్యాయులు రేణుక, మంజుల పాల్గొన్నారు.

శామీర్‌పేట మండలంలో..

శామీర్‌పేట : సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని పాఠశాలల్లో గురుపూజ దినోత్సవాలు నిర్వహించారు. మహిళా శక్తి మైవాయిస్ తెలంగాణ అధ్యక్షురాలు హైమారెడ్డి, కౌన్సిలర్ హరిబాబు, రమేశ్, మాజీ ఎంపీటీసీ జైపాల్‌రెడ్డి,శశాంత్, ప్రధానోపాధ్యాయులు బాలేశ్, హరికృష్ణారెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయవృత్తి గౌరవప్రదమైంది..

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 5 : ఉపాధ్యాయ వృత్తి అంటే ఎంతో గౌరవప్రదమైందని డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ఎన్. మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం పద్మావతి ఫంక్షన్‌హాల్లో టీచర్స్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ గంప నాగేశ్వర్‌రావు, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ఎన్. విశ్వేశ్వర్ రావు, పీజీడీ లయన్ లింగారెడ్డి, పీజీడీ లయన్ పి. రవీంద్రనాథ్ గుప్తా, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరి వి. హరిహర సుబ్రమాణ్యన్, లయన్ రాఘవేంద్రరావు, లయన్ సంతోష్ కుమార్, ప్రోగ్రాం కన్వీనర్ లయన్ సీహెచ్. ప్రసాద్, లయన్ యాదగిరి రెడ్డి ,తదితరులు పాల్గొని ఉపాధ్యాయులను సన్మానించారు.

ఘనంగా సర్వేపల్లి జయంతి వేడుకలు

కీసర, సెప్టెంబర్ 5: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మండలంలోని పలువురు ఉపాధ్యాయులు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న సర్వేపల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇంకా మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సత్కరించారు. కీసర ఉన్నత పాఠశాలలో కీసర మాజీ